

# అందోలు-జోగిపేట డంపింగ్ యార్డ్‌లో అక్రమంగా చెత్త పారబోత

రెండు డీసీఎంలను పట్టుకున్న మున్సిపల్ అధికారులు

వాహన యజమానికి రూ.40 వేల జరిమానా విధింపు




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 26 మే 2026 పేజీలు : 10


# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట



దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

పట్టుదలతో ముందుకు సాగితే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించగలరు : టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి

# వైభవంగా రేణుకా ఎల్లమ్మకు బోనాలు

పోతరాజుల విన్యాసం...
శివ సత్తుల పూనకలు..
యువకుల నృత్యాలు..
అమ్మా మమ్మల్ని దీవించు తల్లి



## ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు నిలిపివేయాలి.

**మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి**



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 26 :** పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపడుతున్న మంత్రి, ఎమ్మెల్యేలకు ముందు రైతుల వద్దు కొనుగోలు చేయాలని సూచించినం దుకు ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై చర్యలు తీసుకోవడం అన్యాయమని మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి విమర్శించారు.కార్మికులకు ప్రజల పక్షాన మాట్లాడే హక్కు ఉందనే విషయాన్ని గుర్తించకుండా అధికారులు మూర్ఖంగా వ్యవహరించ డం బాధాకరమని పేర్కొన్నారు.పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలపై జగిత్యాలలో నిరసన చేపడుతున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు "ముందు వడ్లు కొనండి" అని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్ డ్రైవర్ అశోక్‌కు డ్యూటీకి రావద్దంటూ రిమూవల్ లెటర్ ఇవ్వడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.డ్రైవర్ అశోక్ తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల సమస్యల గురించి మాత్రమే మాట్లాడానని స్పష్టం చేసినప్పటికీ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రిమూ వల్ లెటర్ జారీ చేయడం కార్మిక హక్కుల ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలపై స్పందించడం ప్రతి ఉద్యోగి కనీస బాధ్యత అని పేర్కొన్నారు. రైతుల తరఫున మాట్లాడిన డ్రైవర్ అశోక్‌ను అభినందిస్తున్నా మని తెలిపారు. వెంటనే డ్రైవర్ అశోక్‌పై తీసుకున్న చర్యలను ఉపసంహరించు కోవాలని ప్రభుత్వానికి, ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు.

## జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి**



**అల్లాదుర్గం మే 26 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలో గల చిల్వర్ గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి కలిసి మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర క్వింటాల్కు 3699 రూపాయలు చెల్లిస్తుందన్నారు. ఎకరాకు 10 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి, డిసిసి జిల్లా కార్యదర్శులు అంజా గౌడ్, బాలకిషన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం,సర్పంచ్లు వీరన్న శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు సాయిబాబా, కొంక శ్రీశైలం, మహేష్ , జైపాల్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ నాయక్ , ప్రభు , రఘువీర్, సంగమేష్,ఉప సర్పంచ్ శ్రీకాంత్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సెక్రటరీ శివ గౌడ్, సంపత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయం



**నర్సాపూర్ మే 26 (ప్రజాజ్యోతి)** మహిళల ఆర్థిక అభ్యున్నతి, స్వయం ఉపాధి కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'ను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంద ని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి స్పష్టం చేశారు. పురపాలక సంఘం, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహిళా వారోత్సవాల ప్రత్యేక సమావేశాన్ని పురపాలక కమిషనర్ సాయికుమార్‌తో కలిసి ఆమె సమీక్షించారు. ఇందిరా మహిళా శక్తి, స్త్రీ నిధి, పీఎం స్వనిధి పథకాల ద్వారా రుణాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన, వీధి వ్యాపారుల గుర్తింపుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం, పొదుపు సంఘాల పరిధిలోకి రాని అర్హులైన మహిళలను గుర్తించి నూతన గ్రూపులను ఏర్పా టు చేసేందుకు వార్డుల వారీగా సమగ్ర సర్వేకు శ్రీకారం చుట్టా రు. కార్యక్రమంలో మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, కౌన్సిలర్లు అఫ్రీన్, అంతారం సుధీర్ గౌడ్, సీఓ దేవపాల, ఆర్పీలు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చొద్దు.. కుళ్ళింపజేయాలి!



**నర్సాపూర్ మే 26 (ప్రజాజ్యోతి)** వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల భూసారంతో పాటు పర్యావరణం దెబ్బతింటుందని, వాటిని పొలాల్లోనే కుళ్ళింపజేసి ఎరువుగా మార్చుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో వరి కొయ్యలు తగలబెడుతున్న పొలాలను ఏడీ దీపిక, ఏఈఓ మోహన్‌లతో కలిసి ఆయన పరిశీలించారు. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ 15 కిలోల యూరియాను చల్లి, నీటి తడి ఇచ్చి రోటవేటర్‌తో దున్నితే 20-30 రోజుల్లో కొయ్యలు పూర్తిగా కుళ్ళిపోతాయన్నారు. దీనివల్ల భూమికి భాస్వరం, సల్ఫర్ వంటి పోషకాలు అంది, రసాయన ఎరువుల ఖర్చు తగ్గి తదుపరి పంటకు అధిక దిగుబడి వస్తుందని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు, రైతులు ఉన్నారు.

# ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా చింతల భాగయ్య

### ఉపాధ్యక్షులు కన్నే బోయిన నర్సింలు

### అప్పాజీపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం



**కొల్చారం( ప్రజాజ్యోతి ) మే 26 :** మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామంలోని ముదిరాజ్ సంఘ సభ్యులు, పెద్దలు, యువత, ప్రముఖుల సమక్షంలో జరిగిన సమావేశంలో సంఘ భవిష్యత్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సామాజిక ఐక్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఏకగ్రీవ నిర్ణయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా సంఘం అధ్యక్షులుగా చింతల భాగయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన నర్సింహులు ముదిరాజ్, కోశాధికారిగా కన్నెబోయిన వేణు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా చింతల చంద్రశేఖర్ ముదిరాజ్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు సంఘ సభ్యులు శాలువా, పూలమాలలతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడు చింతల భాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ సంఘ సభ్యులందరి సహకారంతో ముదిరాజ్ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువతకు ప్రోత్సాహం, విద్యా మరియు సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. ఉపాధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహులు ముదిరాజ్ మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు తీసుకెళ్తామన్నారు. సంఘ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు , సభ్యుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. సంఘ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటిస్తూ సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతవుతున్న పుడమి తల్లి





**నేలతల్లికి తీరని నష్టం - గాలిలో విషపు చాయలు**

**అల్లాదుర్గం మే 26 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం మండలంలో వరికోతలు పూర్తయిన పొలాలన్నీ నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. రైతులు తదుపరి పంట వేసేందుకు తొందరపడి వరిగడ్డిని, కొయ్యలను పొలంలోనే తగులబెడుతుండడంతో పుడమి తల్లి అగ్నికి ఆహుతవుతోంది. దీంతో భూసారం క్రమంగా క్షీణించి, పర్యావరణం కలుషితమవుతోంది .వరికొయ్యలు కాల్చడం వల్ల భూమి పైపొరలో ఉండే సూక్ష్మజీవులు, వానపాములు పూర్తిగా నశిస్తున్నాయి. నేలకు బలాన్నిచ్చే నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు వేడికి ఆవిరైపోతున్నాయి. ఫలితంగా భూమి గట్టిపడి నిస్సారంగా మారుతోంది. ఒకసారి కాల్చిన భూమి తిరిగి సారవంతం కావడానికి ఏళ్లు పడుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గడ్డి కాలుతున్నప్పుడు వెలువడే కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్ వాయువులు గాలిని విషతుల్యం చేస్తున్నాయి. దీంతో పొలాల పక్కన నివసించే ప్రజలకు, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులకు శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయి. పక్షులు, చిన్న జీవులు కూడా ఈ మంటల్లో చిక్కుకుని మాడిపోతున్న దృశ్యాలు కలచివేస్తున్నాయి.ప్రతి ఏటా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా క్షేత్రస్థాయిలో మార్పు రావడం లేదు. రైతులకు యంత్రాలపై సబ్సిడీ, సకాలంలో అందుబాటులో ఉంచితేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**అధికారుల సూచన**

ఈ విషయంపై గ్రామ వ్యవసాయ అధికారి అమృతు రావు మాట్లాడుతూ, "రైతులు తాత్కాలిక లాభం కోసం వరికొయ్యలు కాల్చడం మానుకోవాలి. రోటవేటర్, స్ట్రా చాపర్ వంటి యంత్రాలతో వాటిని భూమిలోనే కలియదున్నితే అద్భుతమైన సేంద్రియ ఎరువుగా మారుతుంది. దీనివల్ల భూమి బలం పెరిగి, రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుంది. పుడమి తల్లిని కాపాడుకోవడం మనందరి బాధ్యత" అని సూచించారు.

# వైభవంగా రేణుకా ఎల్లమ్మ కు బోనాలు





**పోతరాజుల విన్యాసం...**

**శివ సత్తుల పూనకలు..**

**యువకుల నృత్యాలు..**

**అమ్మా మమ్మల్ని దీవించు తల్లి**

**సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ )** కొల్చారం (ప్రజాజ్యోతి): ఆదిశక్తి పరాశక్తి అమ్మ రేణుకా మాతకు అంగరంగ వైభవంగా బోనాలను ఊరేగించారు. వార్షికోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామంలో రేణుక మాతకు పసుపు కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలను ధరించిన మహిళలు నెత్తిన పెట్టుకుని ప్రధాన విధుల గుండా ఊరేగించారు.మహెత్సవంలో ప్రజాప్రతినిధులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వారిని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఉదయం కుమ్మరి వారి నుండి ఏడంత్రాల బోనం, ఎర్కల వారినుండి ఎరుకల బుట్టి ని ఎదుర్కొచ్చారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ )మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాన్ని నిర్మించి ప్రతి సంవత్సరం అమ్మవారి కళ్యాణం, బోనాల నిర్వహణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్న గౌడ సంఘ సభ్యులను అభినందించారు. అమ్మవారి ఆశీస్సులతో ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్టశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ పెద్దలతో పాటు తదితర గ్రామాలనుండి విచ్చేసిన పెద్దలకు గౌడ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఉత్సవ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ ) నరేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, అంజగౌడ్, రంగగౌడ్, నాగరాజు గౌడ్, నవీన్ గౌడ్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శంకర్ గౌడ్, రఘుపతి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ చలం నర్సిములు,వార్డు సదాల నర్సింలు, రామాంజం, కదూరి సుశీలా, సావిత్రి, కొంగోటి వీరేశం, గ్రామ కార్యకర్తలు, చింతల సురేందర్, పార్టీ అధ్యక్షులు పహాద్ పాషా. చింతల శేకులు పంచాయతీ కార్యదర్శి పణింద్ర కృష్ణ, మరియు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు లేని గ్రామాలే లక్ష్యం

**ఐసీడీఎస్ సూపర్వైజర్ శివకుమారి**



నర్సాపూర్ మే 26 (ప్రజాజ్యోతి) బాల్య వివాహాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ శివకుమారి పిలుపునిచ్చారు. మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో సర్పంచ్ పోచయ్య ఆధ్వర్యంలో మంగళవారం విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలకు అవగాహన సదస్సు నిర్వహించారు. 'బాల్య వివాహం.. బతుకులు ఆగం' అనే అంశంపై అవగాహన కల్పించారు. సీతా రాంపూర్‌ను బాల్యవివాహ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని, చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తే అమ్మాయిల జీవితాలు నాశనమవుతాయని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఊహ, భరోసా టీం ప్రతినిధులు భార్గవి, సంగీత, అంగన్‌వాడీ టీచర్ అశ్విని, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్**






**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 26,:** 99 ప్రజాపాలన ప్రణాళిక భాగంలో భాగంగా మెదక్ జిల్లాను కలెక్టర్ కార్యాలయం నందు మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహం బతుకు ఆగమని నినాదంతో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనిసెఫ్ ప్రతినిధి డేవిడ్ రాజు బాల్యవివాల గురించి వాటి నివారించ డంలో బాల్య వివాహ నిరోధక అధికారుల పాత్ర గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అధితులు డి ఆర్ ఓ అంబదాస్ రాజేశ్వర్ ,డి ఆర్ డి ఏ , శ్రీనివాసరావు డి ఎం ఎచ్ ఓ శ్రీరామ్, డి పి ఓ , యాదయ్య నర్సాపూర్ మున్సిపల్ చర్మన్ విచ్చేసి మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చి దిద్దాలని పిలుపు నిచ్చారు.ఇంచార్జి జిల్లా సంక్షేమ అధికారి స్వరూప రాథోడ్ మాట్లాడుతూ.. బాల్య వివరాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత వహించాలని , మెదక్ జిల్లాని బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని , ఒకవేళ బాల్య వివాహాలు జరిగితే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్లు మెడికల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్లు పంచాయతీ సెక్రటరీలు ఏఎన్ఎం ఐసిపిఎస్ సిబ్బంది సిహెచ్ఎల్ సిబ్బంది హబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా అన్లోడింగ్

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



మెదక్ (ప్రజాజ్యోతి ) మే 26 : ధాన్యాన్ని వేగంగా అన్లోడింగ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మిల్లర్లకు సూచించారు. మంగళవారం తూప్రాన్ మండలంలోని నవదుర్గ రైస్ మిల్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యాన్ని త్వరగా అన్లోడింగ్ చేయాలని, హమాలి, లారీలను అందుబాటులో ఉంచుకోవాలని మిల్లర్లకు సూచించారు. అన్లోడింగ్ ఆలస్యం జరగకుండా మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాల న్నారు. అన్లోడింగ్ లో హమాలీని షిఫ్ట్ ల ప్రకారం పని చేయించాలన్నారు. తూప్రాన్ గ్రామ శివారులో వరి ధాన్యం కొనుగోలు , నిల్వ కోసం ఏర్పాటు చేసిన ప్రైవేట్ గిడ్డంగిని పరిశీలించారు. తూప్రాన్, వర్గల్ శివంపేట మండలాల నుండి సేకరించిన వరి ధాన్యాన్ని ఈ గిడ్డంగిలో నిల్వ చేయనున్నట్లు తెలిపారు. గిడ్డంగిలోని నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సౌకర్యాలు ,భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో జయా చంద్రారెడ్డి, డీఎం సివిల్ సప్లై అధికారులు, మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## అర్హులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల మంజూరు

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ (ప్రజాజ్యోతి )మే 26 :జిల్లాలో అర్హులైన వారికి ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారుల ఆదేశించారు. కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు అయినా టూవీలర్, త్రీ వీలర్, సోలార్ పంప్ సెట్, వివిధ పథకాలకు నిజమైన అర్హులను గుర్తించాలన్నారు. గతంలో జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 1600 మంది దరఖాస్తు చేసుకున్నారని, మెదక్ జిల్లా లక్ష్యం 247 గా ఉందని ,వారిలో అత్యంత పారదర్శకంగా రుణాలు మంజూరు చేసేలా అధికారులు ప్రత్యేక ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. అర్హత గల నిజమైన లబ్ధిదారులకు మాత్రమే కార్పొరేషన్ సబ్సిడీ రుణాల అందించాలని అధికారులకు సూచించారు. మే 31వ తేదీ వరకు అన్ని దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేసి ఆన్లైన్ ద్వారా, ఆఫ్లైన్ ద్వారా లబ్ధిదారుల వివరాలను ఉన్నతాధికారులకు పంపించాలని ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎంపీడీవోలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సౌకర్యాలే ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**-అన్నారం 4వ వార్డులో రూ.72.50 లక్షల సీసీ రోడ్డుకు శంకుస్థాపన**





పటాన్ చెరు/ప్రజాజ్యోతి"ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వేగంగా పనులు చేపడుతోంది" అని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామం 4వ వార్డులో వెంకటసాయి, రేణుక, ప్రకృతివనం కాలనీల ప్రధాన రహదారికి రూ.72 లక్షల 50 వేల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల అభివృద్ధి నిధులు కేటాయించడం ద్వారా ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారం 4వ వార్డులో నిర్మించనున్న ఈ సీసీ రోడ్ స్థానిక ప్రజలకు ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారంగా మారుతుందని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నా మని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ గోకర్ జయశంకర్ గౌడ్, చీమ్ముల గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ సంజీవ రెడ్డి, గుమ్మడిదల మున్సిపాలిటీ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట





**: దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**

**పట్టుదలతో ముందుకు సాగితే దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించగలరు : టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్;దివ్యాంగుల సంక్షేమం, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి,తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యలు దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు, స్కూటీలు, బ్యాటరీ వీల్ చైర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 30 మందికి స్కూటీలు, 15 మంది లబ్ధిదారులకు బ్యాటరీ వీల్ చైర్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దివ్యాంగులు స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలు, ఉపాధి అవకాశాలు, సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులు కూడా ప్రభుత్వ సేవలు సులభంగా పొందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టీజీఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, పట్టుదల, మనోధైర్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. దివ్యాంగులు సర్వాంగులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రత్యేకతను చాటు కుంటున్నారని కొనియా డారు. లక్ష్య సాధనకు కృషి, ఆత్మవిశ్వాసం ఎంతో అవసర మని చెప్పారు. దివ్యాంగులు తమలో ఉన్న ప్రతిభను వెలికితీసుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాను స్టాఫ్ నర్స్‌గా పనిచేసిన రోజుల్లో లెప్రసీ వార్డులో సేవలు అందించిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, చేసే పనిలో సేవాభావం, నిబద్ధత ఉంటేనే నిజమైన సంతృప్తి లభిస్తుందని పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం జిల్లా సంక్షేమ శాఖ ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. వారికి అత్యుత్తమ సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంతరావు, షఫీ, నర్సింలు, రాయకోటి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేయొద్దు: చట్టరీత్యా నేరం. బాల్య వివాహాల వలన జరిగిన నష్టాలపై అవగాహన సదస్సు. ఎస్. ఐ. రవి గౌడ్



**కల్హే ర్. 26.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్‌లోని మహదేవ్ పల్లి గ్రామంలో బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని ఎస్సై రవి గౌడ్ అన్నారు. మహదేవ్పల్లి గ్రామంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనర్లకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికలు ఆరోగ్య సమస్యల బారిన పడతారని పేర్కొన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే స్థానిక పోలీసులకు తెలపాలన్నారు. ఇట్టి వ్యవస్థను పూర్తిగా తుడుచుకొని పోవాలంటే యువతి యువకులు ముందు తమ తల్లిదండ్రులకు బాల్య వివాహాల వలన జరిగే కష్టనష్టాలు అమ్మాయిలకు జరిగే అనర్థాల గురించి పూర్తి అవగాహన కలిగించాలి. ప్రతి గ్రామంలో తమ వీధిలో ఎక్కడైనా ఇలాంటి బాల్యవివాహాలు జరుగుతే వెనువెంటనే వారికి కౌన్సిలింగ్ ద్వారా బాల్యవివాహానికి నిరోధించడానికి ఆస్కారం ఉంటుంది కావున ప్రతి ఒక్కరూ విధిగా కర్తవ్య నిర్వహణ విధిగా ప్రతి ఒక్కరు నడుము బిగించి ఇటువంటి దురాచారాన్ని దూరం మాపడానికి కలిసికట్టుగా పనిచేయడానికి ముందుకు రావాలి యువకులు యువకులు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు అని కల్హే ర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ రవి గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

## చెత్త పై సమరం..

**పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత**

**కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్**



**జహీరాబాద్, మే 26(ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డులో పర్యావరణ పరిరక్షణకై వార్డు కౌన్సిలర్ నామ స్రవంతి రవికిరణ్ నడుం బిగించారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి వార్డులోని పలు చోట్ల ప్రచారబోర్డుల ను ఏర్పాటు చేయించారు. వార్డులో ఇంటింటికి తిరుగుతూ చెత్తను బహిరంగ ప్రదేశాలలో పడివేయ కుండా మున్సిపల్ చెత్త ఆటోలో వేయాలని ప్రజలకు గులాబీ పువ్వులను ఇస్తూ వేడుకున్నారు. చెత్తను మున్సిపల్ ఆటోకు అందజేయకుండా బహిరంగ ప్రదేశాలలో పడి వేయడం వల్ల అందులో ఉండే ప్లాస్టిక్ వ్యర్థాలను పలు జంతువులు తిని మృత్యు వాత పడుతున్నా యని, ప్లాస్టిక్ వ్యర్థాలు గాలికి మురికి కాలువలలో పడిపోయి మురికి నీరు ముందుకు వెళ్లకుండా ఎక్కడికక్కడే ఆగిపోతున్నాయని ప్రజలకు తెలియజేశారు.. స్వచ్ఛ 27వ వార్డు కావడానికి ప్రజలు సహక రించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పర్యావరణ అధికారి రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గానికి పృథ్వీరాజ్ ముదిరాజ్ శుభాకాంక్షలు



**రామచంద్రాపురం:**రామచంద్రాపురం ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా వారికి బీఆర్ఎస్ నాయకులు, మాద్రి పృథ్వీరాజ్ ముదిరాజ్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు ఆయనను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో మాద్రి పృథ్వీరాజ్ ముదిరాజ్ గారు నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజ ఐక్యత, యువత అభివృద్ధి, మరియు సామాజిక పురోగతి కోసం ఈ సంఘం కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు.ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ పూర్తి స్థాయిలో అండగా ఉంటానని, సంఘానికి అవసరమైన ప్రతి విషయంలోనూ తన వంతు సహకారాన్ని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సమాజ హక్కులు, సంక్షేమం, మరియు అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన నూతన కమిటీకి సూచించారు.

## వరి రవాణా కొరకో లారీల కొరత.. పేరుకుపోయిన ధాన్యం కుప్పలు..?



**కల్హే ర్. 26.మే.ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని మండలం కల్హేర్. రాపర్తి, కృష్ణపూర్.మార్ది. నాగధర్.మీర్ఖంపేట్.తదితర శివార్లలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన ధాన్యం కుప్పలు.కుప్పలు గా రోజు లు గా పేరుకుపోయాయి. వరి రవాణాకు అవసరమైన లారీల కొరత తీవ్రంగా ఉండటంతో ధాన్యం సేకరణలో తీవ్ర జాప్యం నెలకొంది. ధాన్యం అమ్ముకోవ డానికి వచ్చి రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు సాగకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆకాశం మేఘావృతమై ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు అన్నారు. వెంటనే స్థానిక ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకొని అధిక మోతాదులో రవాణా సౌకర్యానికి లారీలను తెప్పించి వడ్లను వెనువెంటనే గోదాములకు తరలించాలని రైతు లు కోరుకుంటున్నారు ఎప్పుడు ఎలా వస్తుందో వర్షం తెలియడం లేదు కావున వర్షంతో తడసి పంట చాలా నష్ట కలుగుతుందని. కావున ఇలాంటి అసౌకర్యాన్ని వెనువెంటనే పరిష్కారం చూపడానికి ముందుకు రావాలని రైతులు కోరుకుంటున్నా.

## నూతన బిసి సంక్షేమ శాఖ అధికారిగా కే. ఉపేందర్



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 26 :** నూతన బిసి సంక్షేమ శాఖ అధికారిగా కే. ఉపేందర్ మెదక్ జిల్లా కు కమీషనరేట్ నుంచి బదిలీ పై వచ్చారూ. కలెక్టరేట్ క్యాంప్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ కు పూల మొక్క అందించి మర్యాదపూర్వ కంగా కలిశారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఆయనకు సూచించారు .

## ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సియం ఆర్ ఎఫ్)

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం. ఉజ్వల్ రెడ్డి**



**జహీరాబాద్, మే 26(ప్రజా జ్యోతి న్యూస్)** పట్టణంలో గల ఆదర్శనగర్ కాలనీ డా సిద్దం. ఉజ్వల్ రెడ్డి నివాసంలో సోమవారం జహీరాబాద్ నియోజకవర్గం చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్(సి యం ఆర్ ఎఫ్) చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం. ఉజ్వల్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద లకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకు వచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ లకు,సెట్విన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి లకు చెక్కులు పొందిన లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, మున్సిపల్ చైర్మన్ యూనస్, సీడీసీ ఛైర్మెన్ మొబిన్, మున్సిపల్ కౌన్సిలర్స్ జంగీర్ జమీల్ నిజాం మాజ్జి సర్పంచ్ అర్షజాద్ జమా పటేల్ సీనియర్ నాయకులు, పట్లోళ్ళ.శ్రీకాంత్ రెడ్డి 27వార్డు ఇంచార్జ్ జగదీష్ గుప్తా కొత్తూరు మాజీ సర్పంచ్ జగదీష్ రాజు అశ్విన్ జహీర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందోలు-జోగిపేట డంపింగ్ యార్డ్‌లో అక్రమంగా చెత్త పారబోత

**-రెండు డీసీఎంలను పట్టుకున్న మున్సిపల్ అధికారులు**

**-వాహన యజమానికి రూ.40 వేల జరిమానా విధింపు**






**అందోలు, మే26, (ప్రజాజ్యోతి):** ఇతర ప్రాంతాల నుంచి చెత్తను తీసుకొచ్చి జోగిపేట మున్సిపల్ డంపింగ్ యార్డ్‌లో అక్రమంగా పారబోస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి రెండు డీసీఎంలలో తరలించిన చెత్తను గుర్తించి, సంబంధిత వాహన యజమానికి రూ.40 వేల జరిమానా విధించారు.స్థానికంగా ఇటీవల డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో చెత్త పరిమాణం పెరుగుతుండటంతో మున్సిపల్ అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఇతర ప్రాంతాల నుంచి రెండు డీసీఎంలలో చెత్తను తరలించి డంపింగ్ యార్డ్‌లో పడేస్తున్నట్లు గుర్తించారు. వెంటనే చర్యలు చేపట్టిన అధికారులు వాహనాలను నిలిపివేసి వివరాలు సేకరించారు.అనుమతులు లేకుండా మున్సిపల్ డంపింగ్ యార్డ్‌ను వినియోగించడం, ప్రజారోగ్యానికి హానికరంగా వ్యవహరించడం, పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నందుకు సంబంధిత వాహన యజమానికి రూ.40 వేల జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడితే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్‌లో అనధికారికంగా చెత్త పారబోస్తే పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, దోమల వ్యాప్తి, కాలుష్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలో చెత్త నిర్వహణపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తామని వెల్లడించారు.స్థానిక ప్రజలు కూడా మున్సిపల్ అధికారుల చర్యలను స్వాగతిస్తూ, బయటి ప్రాంతాల చెత్తను జోగిపేటలో పడేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమంగా చెత్త తరలింపు జరిగితే వెంటనే సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అందోల్‌కు విద్యా వరం

**-మంత్రి చొరవతో జేఎన్‌టీయూహెచ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల అభివృద్ధికి రూ.57.50 కోట్లు**

**అందోలు, మే 26, (ప్రజాజ్యోతి):**అందోల్ నియోజకవర్గ విద్యా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూ.57.50 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో అందోల్ నియోజకవర్గం విద్యా రంగంలో కొత్త దిశగా అడుగులు వేయనుందని స్థానిక ప్రజలు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ నిధులతో కళాశాలకు ఆధునిక అకాడెమిక్ భవనాల నిర్మాణం, బాలుర, బాలికల కోసం ప్రత్యేక హాస్టళ్ల ఏర్పాటు, అతిథుల కోసం గెస్ట్ హౌస్ సదుపాయాలు, శాశ్వత క్యాంపస్ అభివృద్ధి వంటి కీలక పనులు చేపట్టనున్నారు. దీంతో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి రావడంతో పాటు పరిశోధన, నాణ్యమైన విద్యకు అనుకూల వాతావరణం ఏర్పడనుంది

**విద్యా రంగంలో అందోల్‌కు కొత్త గుర్తింపు**

ప్రస్తుతం ఉన్న తాత్కాలిక సదుపాయాల స్థానంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన శాశ్వత క్యాంపస్ ఏర్పాటవుతుండటంతో జేఎన్‌టీయూహెచ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల రాష్ట్ర స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు పొందనుందని అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించనుంది.మంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ విద్య, వైద్య రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ఇప్పటికే వైద్య సేవల విస్తరణ, ఆరోగ్య మౌలిక వసతుల పెంపు వంటి చర్యలు చేపట్టిన ప్రభుత్వం, ఇప్పుడు విద్యా రంగానికీ భారీగా నిధులు కేటాయించడం విశేషంగా మారింది.


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

TECHNICAL EDUCATION - Development of infrastructure facilities for JNTUH University College of Pharmaceutical Sciences, Sultanpur, Sangareddy District - Administrative Sanction for an amount of Rs.57.50 Crore/- (Rupees Fifty Seven Crore and Fifty Lakhs only) - Orders - Issued.

HIGHER EDUCATION (TE) DEPARTMENT

G.O.Rt.No.91 Dated 26-05-2026
Read:-

From the Commissioner of Technical Education, Hyderabad, Letter No.CTE-ACD1/ACAD/99/2024-ACADEMIC-I-1 dt.13.12.2024 & 10.03.2026

ORDER

In the reference read above, the Commissioner of Technical Education, Hyderabad, has stated that the Registrar, Jawaharlal Nehru Technological University Hyderabad has forwarded a comprehensive proposal towards construction of Academic-cum-Administrative Block, Boys Hostel, Girls Hostel, Guest House and other essential support buildings along with the detailed estimates and architectural drawings for development of the required infrastructure for establishing a permanent campus of Jawaharlal Nehru Technological University Hyderabad University College of Engineering, Sultanpur, at an estimated cost of Rs. 70.00 Crores and requested to forward the said proposal to Government for according administrative and financial sanction for the proposal and allot necessary funds.

2. Government, after careful examination in the matter, hereby accord Administrative Sanction for an amount of Rs.57.50 Crore/- (Rupees Fifty Seven Crore and Fifty Lakhs only) for providing infrastructural facilities for Jawaharlal Nehru Technological University Hyderabad University college of Pharmaceutical Sciences, Sultanpur, Sangareddy District.

3. The Commissioner of Technical Education, Telangana, Hyderabad and the Registrar, Jawaharlal Nehru Technological University, Hyderabad shall take necessary further action in the matter accordingly.

4. This order issues with the concurrence of Finance(EBS.IV) Department vide their U.O.No.913713/36/A2/EBS.IV/HE/2026, dated 13.04.2026.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

DR YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Technical Education, Telangana, Hyderabad
The Registrar, Jawaharlal Nehru Technical University, Hyderabad
The Pay & Accounts Officer, Hyderabad
The Director of Treasuries and Accounts, Telangana, Hyderabad
The Accountant General, Hyderabad
Copy to
The Finance (EBS.IV) Department
SF/SC

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

**యువత భవిష్యత్తుకు బలమైన పునాది**

"విద్యాభివృద్ధే యువత భవిష్యత్తుకు బలమైన పునాది" అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఫార్మాస్యూటికల్ విద్యకు దేశవ్యాప్తంగా పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా, ఈ కళాశాల అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉన్నత అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత అందోల్ నియోజకవర్గం విద్యా రంగంలో మరింత ప్రగతి సాధించడంతో పాటు రాష్ట్రంలో ప్రముఖ విద్యా కేంద్రంగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతూ మంత్రి కృషిని అభినందిస్తున్నారు.

## ఖరీఫ్ సీజన్‌కు జనుము విత్తనాల పంపిణీ ప్రారంభం

**రాయికోడ్ మే 26 ప్రజా జ్యోతి :** మండల రైతులకు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించనున్నట్లు ఏఓ సారిక తెలిపారు. రాయికోడ్ ఎక్స్ రోడ్డులోని ఏఆర్ఎస్ కె (ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం)లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆసక్తి గల రైతులు త్వరితగతిన సంప్రదించి విత్తనాలను పొందాలని సూచించారు. విత్తనాల కోసం వచ్చే రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు పట్టా పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు వెంట తీసుకురావాలని కోరారు.జనుము విత్తనాల ఒక్క బ్యాగ్ బరువు 40 కిలోలు కాగా, ఒక్క బ్యాగ్ ధర రూ.3110గా నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సైబర్ నేరాల బాధితులకు సత్వర న్యాయం అందించాలి : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**పరితోష్ పంకజ్ ఆదేశం**







**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:**సైబర్ నేరాల బాధితులకు వేగవంతమైన సేవలు అందిస్తూ సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పోలీసు అధికారులకు సూచించారు. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఫంక్షన్ వర్టికల్ దృశ్య సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.సైబర్ నేరాలలో రూ.50 వేల లోపు డబ్బు కోల్పోయిన బాధితులకు మనీ రిస్టోరేషన్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ద్వారా త్వరితగతిన రీఫండ్ అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌హెచ్ఓలకు ఆదేశించారు. అలాగే మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ కేసులను త్వరగా ఛేదించాలని సూచించారు.కోర్టు డ్యూటీ అధికారులు సిఎంఎస్ (కోర్టు మానిటరింగ్ సిస్టమ్)లో ప్రతిరోజూ కోర్టు కార్యకలాపాలు, హియరింగ్స్, సమన్లు, సీసీ నంబర్లు తదితర వివరాలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలని తెలిపారు.అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ నేరాలను ఛేదించడం కంటే నేరాలు జరగకుండా నియంత్రించడం మరింత ముఖ్యమని అన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న నైట్ బీట్, పెట్రోలింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెట్రోలింగ్ వాహనాల్లో ఏర్పాటు చేసిన జీపీఎస్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందో లేదో ఎస్‌హెచ్ఓలు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.స్టేషన్ రైటర్లు, సైబర్ వారియర్స్ ప్రతి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వివిధ కేసుల్లో నిర్దేశిత గడువులో చార్జిషీట్లు దాఖలు చేసేలా సహకరించాలని సూచించారు.ఈ సమావేశంలో డి4సి డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ రవి, ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, సైబర్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎబోలా కేసుల్లేవు....

**- ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఎయిర్‌పోర్టులో కట్టుదిట్టమైన స్క్రీనింగ్**

**- గాంధీ ఆస్పత్రిలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డు ఆరోగ్య శాఖ సమీక్షలో మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**అందోలు, మే 26, (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదని, ఎబోలా లక్షణాలు ఉన్న వ్యక్తులను కూడా గుర్తించలేదని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ఎబోలా వైరస్‌పై ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలోకి ఎబోలా ప్రవేశించకుండా విమానాశ్రయ స్థాయిలోనే పటిష్ట చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఆఫ్రికాలోని కొన్ని దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో, ఎబోలా నివారణ, ముందస్తు జాగ్రత్తలు, వైద్య సన్నద్ధతపై మంగళవారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అధికారులు మంత్రికి వివరించిన ప్రకారం, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు రాష్ట్రంలో అన్ని ముందస్తు చర్యలు అమలు చేస్తున్నారు. ముఖ్యంగా ఎబోలా ప్రభావిత దేశాలైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, సౌత్ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులను శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలోనే క్షుణ్ణంగా పరీక్షిస్తున్నారు. అక్కడ ప్రత్యేక వైద్య బృందం డాక్టర్లు, హెల్త్ ఇన్‌స్పెక్టర్లు, పారామెడికల్ సిబ్బందితో కలిసి స్క్రీనింగ్, థర్మల్ స్కానింగ్ నిర్వహిస్తోంది. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని 108 అంబులెన్స్ సేవలను 24 గంటలపాటు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. అలాగే గాంధీ ఆస్పత్రిలో 10 పడకల ప్రత్యేక ఐసోలేషన్ వార్డును సిద్ధం చేసినట్లు వెల్లడించారు. జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ సునీల్ కుమార్‌ను నోడల్ అధికారిగా నియమించినట్లు చెప్పారు.



అనుమానితుల నమూనాలను పరీక్షల కోసం పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవీ)కు పంపనున్నట్లు పేర్కొన్నారు. ఎబోలా వ్యాప్తి ఉన్న దేశాల నుంచి వచ్చినప్పటికీ లక్షణాలు లేని ప్రయాణికులను 21 రోజులపాటు హోమ్ ఐసోలేషన్‌లో ఉంచుతున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా నిఘా బృందాలు వీరిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయని చెప్పారు. ఈ నెల 25వ తేదీ వరకు ఎబోలా ప్రభావిత దేశాల నుంచి 58 మంది హైదరాబాద్‌కు చేరుకున్నారని, వీరిలో ఎవరికీ ఎలాంటి లక్షణాలు లేవని వెల్లడించారు. వారందరినీ 'కేటగిరీ-1' కింద గుర్తించి హోమ్ ఐసోలేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వారిని వెంటనే గాంధీ ఆస్పత్రిలోని ఐసోలేషన్ వార్డుకు తరలించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రులన్నీ పూర్తి అప్రమత్తంగా ఉండాలని, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ ప్రోటోకాల్స్‌ను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. విమానాశ్రయ అధికారులు, జిల్లా నిఘా బృందాలు, ఆస్పత్రుల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజారోగ్య రక్షణ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థ సిద్ధంగా ఉందని మంత్రి తెలిపారు.

# సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం..



-అందోల్ జోగిపేటలో ఉల్లాస్ వాలంటీర్లకు శిక్షణ



**అందోలు, మే 26, (ప్రజాజ్యోతి):** అందోల్-జోగిపేట పురపాలక సంఘాన్ని సంపూర్ణ అక్షరాస్యత దిశగా తీసుకెళ్లే లక్ష్యంతో మెప్మా ఆధ్వర్యంలో ఉల్లాస్ నవ భారత్ సాక్షరత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వయోజన విద్యా శాఖ సౌజన్యంతో నిర్వహించిన ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో వాలంటీర్లకు ఒకరోజు పాటు అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. పురపాలక సంఘ పరిధిలోని నిరక్షరాస్యులకు చదువు నేర్పే బాధ్యతను వాలంటీర్లు చేపట్టనున్న నేపథ్యంలో, వారికి అక్షర వికాసం, బోధనా పద్ధతులు, సామాజిక చైతన్యం వంటి అంశాలపై సవివరంగా శిక్షణ ఇచ్చారు. సీఆర్‌పీలు మౌనిక, పద్మలు వాలంటీర్లకు ప్రాయోగికంగా శిక్షణ అందించి అక్షరాస్యత ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అందోల్ జోగిపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ.. "చదువు ప్రతి ఒక్కరి హక్కు, నిరక్షరాస్యత నిర్మూలన కోసం వాలంటీర్లు సేవాభావంతో పనిచేయాలి. అందోల్ జోగిపేటను పూర్తి అక్షరాస్య పట్టణంగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొని వయోజన విద్య ప్రాధాన్యతను వివరించారు. మెప్మా టీఎంసీ భిక్షపతి గౌడ్, ఆర్పీలు, టీఎల్ఎఫ్, ఎస్ఎల్ఎఫ్ ఓబీలు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అక్షరాస్యత ద్వారా సామాజిక మార్పు సాధ్యమని, ఉల్లాస్ కార్యక్రమం నిరక్షరాస్యుల్లో కొత్త వెలుగులు నింపుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మార్డి గ్రామంలో ని స్టోర్ రూమ్ దగ్ధం. 80.వేల ఆస్థి నష్టం..పేద రైతు ఆవేదన.



**కల్హేర్. 26.,మే.** ప్రజా జ్యోతి కల్హేర్ మండలం మార్డి గ్రామం లోని ఎస్సీ కాలనీలో మంగళవారం సాయంత్రం గైని యేసేపుకు చెందిన స్టోర్ రూమ్ అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. మంటల కారణంగా అందులో ఉన్న బోర్ మోటార్, 25 తట్లు, గోనె సంచులు, పైపులు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనలో సుమారు రూ.80,000 మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. తమను అధికారులు ఆదుకోవాలని గైని యేసేపు వేడుకుంటున్నాడు. ఈ వేసవి కాలంలో రైతులు పూరి గుడిసెల్లో ఉండే వారు ఎండ వేడివి వలన వచ్చే వేడి వలన గాని ఇతర అనివార్య కానలవల గాని జరిగే నష్టాలపై వెంటనే స్థానిక అధికారులకు కలిసి విన్నవించవలెను అలాగే తగు జాగ్రత్తలు తీసుకొని నష్టాలు జరగకుండా చూసుకునే బాధ్యత కూడా వారిపైనే ఉంటుంది కావున ప్రతి ఒక్కరూ వేసవికాలంలో చెత్తాచెదారం దగ్గరుండి కాల్చడం చేయాలి వెనువెంటనే నీటితో ఆర్పివేయడం మంచిది.

## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు

దేశ రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచడంపై కాంగ్రెస్ మండిపడింది. కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సంపన్న స్నేహితులకు ప్రజలను నుంచి దోచిపెడుతున్నారని ఆరోపణలు గుప్పించింది. గత 12 రోజుల్లోనే నాలుగు సార్లు సీఎన్‌జీ ధరలు పెంచారని పేర్కొంటూ ప్రధాని మోదీ 'ఇన్‌ఫ్లేషన్ మ్యాన్' అంటూ వ్యాఖ్యాస్త్రాలు సంధించింది. ఢిల్లీలో సీఎన్‌జీ ధరలను మంగళవారం కిలోకు రూ.2 కేంద్ర ప్రభుతం పెంచింది. తాజా పెంపుతో దేశ రాజధానిలో సీఎన్‌జీ ధర రూ.83.09కి చేరింది. గత 15 రోజుల వ్యవధిలో కేంద్ర ప్రభుత్వం నాలుగోసారి ధరలను పెంచింది. మే 15, 26 తేదీల్లో రూ.2 చొప్పున, మే 18, 23 తేదీల్లో రూ.1 చొప్పున ధరలు పెరిగినట్లు కాంగ్రెస్ విమర్శించింది. సీఎన్?జీ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ సోషల్? మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించింది. "ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోదీ ప్రజలపై కొరడా ఝులిపించారు. సీఎన్‌జీని మళ్లీ రూ.2 పెంచారు. కేవలం 12 రోజుల్లోనే రూ.6 పెరిగింది" అంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు ఎక్కు పెట్టింది. సామాన్య ప్రయాణికులపై ప్రభావం ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో అత్యధిక సంఖ్యలో క్యాబ్‌లు, ఆటోలు, టాక్సీలు, పబ్లిక్ రవాణా వాహనాలు సీఎన్‌జీపైనే నడుస్తుంటాయి. వరుసగా ధరలు పెరుగుతుండటం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, ఆ ప్రభావం సామాన్య ప్రయాణీకులపై పడే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రత్యామ్నాయ ఇంధనంగా భావించే సీఎన్‌జీ ధరలు కూడా ఇలా రికార్డు స్థాయికి చేరుతుండటం పట్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి ఈ ఇబ్బంది కేవలం ఢిల్లీ వాహనదారులకు మాత్రమే. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు, సహజ వాయువు ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంధన కంపెనీలు ధరలను పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా వరుసగా పెరుగుతుండటంతో రవాణా, లాజిస్టిక్స్ ఖర్చులు మరింత అధికమయ్యే పరిస్థితి నెలకొంది. సీఎన్?జీ ధరల పెంపుపై వస్తున్న విమర్శలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగడంతో వినియోగదారులపై భారం